

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ. మాజీ మంత్రులు తలసాని, పొన్నాల, ఎమ్మెల్యేలు పద్మారావు, కాలేరు, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్



మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# కేసీఆర్ మొక్క కాదు.. ఊడల మర్రి

- ఆయన ఆనవాళ్లు చెరిపేయడం ఎవరి తరం కాదు
- పిచ్చోడి చేతిలో రాయిలా సీఎం రేవంత్‌రెడ్డి పాలన
- ఏడాదిలోనే సర్కార్‌పై వ్యతిరేకత
- సమస్యలు చెప్పుకొనేందుకు తెలంగాణ భవన్‌కు క్యూ
- హైదరాబాద్‌ను ముక్కలు చేసేందుకు సీఎం కుట్ర
- తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ అంటే మొక్క కాదు.. ఊడల మర్రి అని, తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ అనే మర్రికి ఉన్న ఊడలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే కాంగ్రెస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, రేవంత్‌రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జిల్లా నేతలతో తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సభలు, సమావేశాల్లో ఎత్తు కుర్చీలేసుకుంటే పెద్దోళ్లు కారని.. మంచి పనులు చేసి ప్రజల మనసును గెలిస్తే పెద్దోళ్లు

> గుర్రం విలువ గాడిదను చూస్తేనే తెలుస్తుందన్నట్టు కేసీఆర్ విలువ కూడా 11 నెలల రేవంత్ పాలనలో ప్రజలకు తెలిసొచ్చింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను పోగొట్టుకున్నామని ప్రజలు బాధపడుతున్నరు. ఎంతమంది నేతలు పార్టీ మారినా కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌కు అండగా ఉన్నరు. అందరం కలిసికట్టుగా 29న చేపట్టే దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం. - కేటీఆర్

> కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సకల జనులు అవస్థలు పడుతున్నరు. ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని ప్రజలు ఇష్టంవచ్చిన బూతులు తిడుతున్నరు. తిట్టినా ఫర్వాలేదు గాని సీఎం పదవికి గౌరవం ఇవ్వాలని ప్రజలను వేడుకునే పరిస్థితికి రేవంత్‌రెడ్డి దిగజారిండు. ఇంత తొందరగా ప్రజావ్యతిరేకత వచ్చిన ఏకైక ప్రభుత్వం రేవంత్ సర్కారే. - కేటీఆర్

అవుతారని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి హితవుపలికారు. రేవంత్‌రెడ్డి మతి తప్పి మాట్లాడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. 'కేసీఆర్ అనే పేరును ప్రజల్లో లేకుండా చేస్తాం.. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణలో ఎదగనీయనంటూ రేవంత్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి తరం కాదన్న విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలని సూచించారు.

### బండి, రేవంత్ బడేభాయ్.. చోటేభాయ్

రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ చోటే భాయ్, బడే భాయ్‌లా మారారని కేటీఆర్ పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ చెట్టాపట్టాలేసుకొని దోస్తానా నడిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూలుస్తుంటే మొట్టమొదట హైడ్రాకు మద్దతుగా మాట్లాడింది బీజేపీ నేతలు బండి సంజయ్, రఘునందన్‌రావు మాత్రమేనని గుర్తుచేశారు. రాజ్ పాకాల ఇంట్లో దీపావళి దావత్ జరిగినప్పుడు కూడా మందు పార్టీ, డ్రగ్స్ పార్టీ అంటూ కాంగ్రెస్ నేతల కంటే ముందుగా బండి సంజయ్ మాట్లాడారని, ఇవన్నీ చూస్తుంటే రేవంత్, సంజయ్ మధ్య ఉన్న స్నేహబంధం ఏమిటో స్పష్టమవుతున్నదని చెప్పారు.

### జనతా గ్యారేజీగా తెలంగాణ భవన్

కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని, తమ బాధలు చెప్పుకోవడానికి తెలంగాణ భవన్‌కు క్యూ కడుతున్నారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ జనతా గ్యారేజీగా మారిందని చెప్పారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను పోగొట్టుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని, ప్రభుత్వం ఎన్ని అవాంతరాలు సృష్టించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాడుతుందని స్పష్టంచేశారు.

### హైదరాబాద్ ప్రజలు చైతన్యవంతులు

హైదరాబాద్ ప్రజలు చైతన్యవంతులని కేటీఆర్ చెప్పారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను గెలిపించారని గుర్తుచేశారు. ఎంతమంది నేతలు పార్టీలు మారినా కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌కు అండగా ఉన్నారని తెలిపారు. 29న చేపట్టే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 400 ఏండ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరాన్ని రేవంత్‌రెడ్డి ముక్కలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఓఆర్ఆర్ వెలుపల, లోపల అంటూ సిటీ పూర్వ వైభవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ ప్రజలంతా ఏకమై రేవంత్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

### దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం : తలసాని శ్రీనివాస్ యాదవ్

రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి ఈ నెల 29 నాటికి 15 ఏండ్లు పూర్తవుతుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ గుర్తుచేశారు. 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరారు. దీక్షా దివస్ సందర్భంగా నిమ్స్‌లో రోగులకు పండ్లు, డ్రై ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం క్యాన్సర్ దవాఖాన సర్కిల్ నుంచి తెలంగాణ భవన్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని అన్ని నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, ప్రజలు భారీఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని కోరారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంపై ఫొటో ఎగ్జిబిషన్ ఉంటుందని వెల్లడించారు.

### పదవులు, ప్రాణాలను లెక్కచేయని మహానేత కేసీఆర్ : సిరికొండ

స్వరాష్ట్ర సాధన కోసం పదవులు, ప్రాణాలను తృణ ప్రాయంగా వదిలేసిన మహానేత కేసీఆర్ అని శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి కొనియాడారు. సుదీర్ఘ కాలం కేసీఆర్‌తో ఉద్యమంతోపాటు, పార్టీలో కలిసి పనిచేయడం మన అదృష్టమని చెప్పారు. పట్టుదలతో రాష్ట్రాన్ని సాధించి పదేండ్ల సుభిక్షమైన పాలన అందించి ఔరా అనిపించుకున్నారని గుర్తుచేశారు.

> కేసీఆర్ అనే మొక్కను తెలంగాణలో ఎదగనీయనంటూ రేవంత్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నడు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం ఎవరి తరం కాదని రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలె. తెలంగాణ ప్రజల కోసం ప్రాణాలు సైతం వదులుకునేందుకు సిద్ధపడ్డ కేసీఆర్ పేరును ప్రజల గుండెల్లోంచి ఎవరూ తొలగించలేరు. -కేటీఆర్

### కేసీఆర్ దీక్షతో యావత్ తెలంగాణ సమాజం కదిలింది : పొన్నాల

తెలంగాణ ఏర్పాటుకు అంగీకరించేలా తన పోరాటంతో కేంద్రం మెడలు వంచిన ధీరుడు కేసీఆర్ అని, సుదీర్ఘ పోరాటం చేయడమే కాకుండా తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న పార్టీలను సైతం జై తెలంగాణ అనేలా చేసిన వీరుడు కేసీఆర్ అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కొనియాడారు. కేసీఆర్ ఆమరణ దీక్షతో యావత్ తెలంగాణ సమాజం కదిలివచ్చిందని గుర్తుచేశారు. 29న నిర్వహించే దీక్షా దివస్ తెలంగాణకు దిక్సూచిగా ఉండేలా చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### రేవంత్ పదవి ఎప్పుడైనా పోవచ్చు: మాగంటి గోపీనాథ్

11 నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విమర్శించారు. సీఎం పదవి నుంచి రేవంత్‌రెడ్డి ఎప్పుడైనా దిగిపోవచ్చని జోస్యం చెప్పారు. ఎన్నికల కోసం హైదరాబాద్ ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

## దేవుళ్లపై ఒట్లు.. హామీలకు తూట్లు

### ఇదీ సీఎం రేవంత్‌రెడ్డి పనితీరు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): దేవుళ్లపై ఒట్లు, కేసీఆర్‌కు తిట్లు, హామీలకు తూట్లు పొడిచిండు తప్ప సీఎం రేవంత్‌రెడ్డి ఏమీ చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 'ఏడాదిలో ఏమీ సాధించలేదు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఒరగబెట్టిందేమీ లేకుండానే సంబురాలు జరుపుకోవడానికి సన్నద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సంవత్సరీకం పెట్టేందుకు సిద్ధమవుతున్నారు' అని విమర్శించారు. మంగళవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్షన్ ఎప్పుడు వస్తుందో? కాంగ్రెస్‌ను ఎప్పుడు పాతరపెడదామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని దుయ్యబట్టారు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, విద్యార్థుల ఆత్మహత్యల సాక్షిగా చెబుతున్నా ఈ ప్రభుత్వ పాలన పట్ల ఏ వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు.

## కేసీఆర్ దీక్షతో కదిలిన తెలంగాణ: వేముల



ఖలీల్‌వాడి, నవంబర్ 26: ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి నాడు కేసీఆర్ ఉద్యమ బాట పట్టి, ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్‌లో నిర్వహించిన దీక్షాదివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసి రాష్ట్రాన్ని సాధించటమే లక్ష్యంగా కేసీఆర్ 29 నవంబర్ 2009లో ఆమరణ నిరాహార దీక్షకు దిగారని తెలిపారు. ఫలితంగా డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వచ్చిందని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఫారూక్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్‌గుప్తా, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నేతలు ప్రభాకర్‌రెడ్డి, రాంకిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ 'దీక్షాదివస్' ప్రజల బ్రహ్మాస్త్రం: జీవన్‌రెడ్డి



ఖలీల్‌వాడి, నవంబర్ 26: కేసీఆర్ చేపట్టిన దీక్షతోనే తెలంగాణ ఏర్పాటైందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో జరిగిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ద్రోహులను తరిమికొట్టింది ఈ బ్రహ్మాస్త్రమేనని ఆయన పేర్కొన్నారు. నేడు మళ్లీ రేవంత్‌రెడ్డి ముసుగులో ఉన్న ద్రోహులను తరిమికొట్టేది ఈ బ్రహ్మాస్త్రమేనని అన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చితికిపోయిందని, ఇప్పుడు మళ్లీ అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితులు నెలకొన్నట్టు తెలిపారు. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ దీక్షాదివస్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రజలపై ఉన్నదని అన్నారు.

## కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు: సబితాఇంద్రారెడ్డి



శంషాబాద్ రూరల్, నవంబర్ 26: కేసీఆర్ తెలంగాణ సాధించిన ఉద్యమకారుడిగా చరిత్రలో నిలిచిపోతారని మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మహమూద్ అలీ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో ప్రజలు మోసపోయిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఒక్క పథకం కూడా అమలు చేయలేదని విమర్శించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, జైపాల్‌యాదవ్, రాజేంద్రనగర్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే మోసం: కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి: 'కాంగ్రెస్ అంటేనే మోసం. ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. ఆరు గ్యారెంటీలు అని నమ్మించింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి, పదకొండు నెలలైనా ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు చేయకుండా నిండా ముంచింది' అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెసోళ్ల మాటలకు మోసపోతే గోసపడుతామని కేసీఆర్ ఆనాడే చెప్పారని, అదే ఇప్పుడు నిజమవుతున్నదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, డీ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌కు వేలాదిగా తరలిరండి: శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 26 : 29న నిర్వహించనున్న దీక్షాదివస్‌కు వేలాదిగా తరలిరావాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షాదివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్షను ప్రారంభిస్తే డిసెంబర్ 9న కేంద్రం దిగివచ్చి రాష్ట్ర ప్రకటన చేసిందని గుర్తుచేశారు. తెలంగాణ సాధనకు కేసీఆర్ చేపట్టిన ఈ దీక్ష చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి క్యామ మల్లేశ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే రాష్ట్రానికి పూర్వ వైభవం: సత్యవతిరాథోడ్



జయశంకర్ భూపాలపల్లి. నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ఉప్పెనలా ఉద్యమాన్ని కొనసాగించి, తెలంగాణ తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేపట్టిన ఫలితంగానే డిసెంబర్ 9న ప్రకటన వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసీఆర్‌తోనే తెలంగాణకు మళ్లీ పూర్వవైభవం వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీని ఎదిరించేది బీఆర్ఎస్సే: ఆర్ఎస్పీ



కామారెడ్డి, నవంబర్ 26: కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి, బీజేపీ కుట్రల నుంచి తెలంగాణను కాపాడేది బీఆర్ఎస్ పార్టీయేనని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన దీక్షాదివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. కేసీఆర్ త్యాగాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందనే దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెలిపారు. కేసీఆర్ త్యాగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పిలుపునిచ్చారు. జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ పాల్గొన్నారు.

## కేసీఆర్ మాదిరి పాలన ఎక్కడా లేదు: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



నల్లగొండ, నవంబర్ 26 : కేసీఆర్ మాదిరిగా పాలన దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేసేందుకు నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మంగళవారం బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. జగదీశ్‌రెడ్డితోపాటు దీక్షా దివస్ ఇన్‌చార్జులు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బండ నరేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విలన్ పాలన నడుస్తున్నదని, వచ్చే రోజుల్లో మళ్లీ కేసీఆరే సీఎం అవుతారని అన్నారు. దీక్షా దివస్ రోజున కేసీఆర్ దీక్షకు సంబంధించిన ఫొటో ప్రదర్శన చేయాలని, ఉద్యమ జ్ఞాపకాలను ఆవిష్కరించుకోవాలని తెలిపారు.

## కేసీఆర్ త్యాగాన్ని మరువలేం: ఎర్రబెల్లి దయాకర్‌రావు



జనగామ, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)/ కరీమాబాద్ : తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన కేసీఆర్ త్యాగం మరువలేనిదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొనియాడారు. మంగళవారం వరంగల్ జిల్లా ఉర్సు గుట్ట సమీపంలోని నాని గార్డెన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశం ఆయన మాట్లాడారు. కేసీఆర్ కోసం యావత్ రాష్ట్రం ఒక్కటయ్యిందని అన్నారు. వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 29న చేపట్టనున్న దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల పార్టీ ముఖ్య నాయకులతో వేర్వేరుగా నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో జనగామ జిల్లా ఇన్‌చార్జి బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పాల్గొన్నారు.

## గ్యారెంటీల పేరుతో నిండా ముంచిన కాంగ్రెస్: మల్లారెడ్డి



దుండిగల్, నవంబర్ 26 : ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచిందని మాజీ మంత్రి మల్లారెడ్డి విమర్శించారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మాటలు నమ్మిన ప్రజలు పూర్తిగా మోసపోయారని అన్నారు.కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేవారని, ప్రస్తుతం రేవంత్ పాలనలో రాష్ట్రం దివాలా తీసినట్టు ఉన్నదని అన్నారు. సమావేశంలో మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు వివేకానంద్, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం: గంగుల



కరీంనగర్ కార్పొరేషన్, నవంబర్ 26 : 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2009 నవంబర్ 29న 'కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో' అన్న నినాదంతో ఆమరణ దీక్ష కోసం కరీంనగర్ నుంచి బయలుదేరిన విషయాన్ని గుర్తుచేశారు. శాసనమండలి ఉపాధ్యక్షుడు బండ ప్రకాశ్ మాట్లాడుతూ.. 29న నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 'నవంబర్ 29' సువర్ణాక్షరాలతో లిఖించే రోజని, రాష్ట్రంలో అది ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కనుమల విజయ, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ మేయర్ రవీందర్‌సింగ్ పాల్గొన్నారు.

MARRI LAXMAN REDDY GROUP OF INSTITUTION
**MLR INSTITUTE OF TECHNOLOGY**
Dundigal Police Station Road, Dundigal-Gandimysamma (M), Medchal (Dist)
Cell: 9652226061 Website: www.mlrit.ac.in

**WALK-IN INTERVIEW**

| | | |
|---|---|---|
| Professor, Assoc. Prof.(PhDs), Asst. Prof. | CSE, CSE (AI&ML, Data Science), ECE, EEE, H&S – Physics, Mathematics, Chemistry, English (NET / SET / Ph.D. only) and MBA. | |
| Walk - in Interview Date & Time | 27th to 29th Nov 2024 | 9:30 AM to 4:00 PM |
| Venue | MLR Institute of Technology, Dundigal Police Station Road, Dundigal, Hyderabad -500043. | |

**Candidates must carry Original Certificates for the Interview**
1. Qualification & Scale of Pay: As per AICTE/UGC norms
2. Candidates who cannot attend Walk-In Interview are advised to send resume to principal@mlrinstitutions.ac.in on or before 28th Nov 2024.

Date: 26-11-2024 Dr. K. Srinivas Rao - PRINCIPAL

### బహిరంగ ప్రకటన

తేది: 26-11-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా సమాచారమివ్వునది ఏమనగా, నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన ఆస్తి కొనుగోలుకు సంబంధించి సదరు ఆస్తి యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆస్తి వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిఫలం కూడా చెల్లించారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన ఆస్తినందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజులలోగా** ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు ఆస్తినందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించుట ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు అనగా సేల్ డీడ్స్/AGPA మొ॥ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

**షెడ్యూల్**

| ఆస్తుల వివరణ | యజమానుల పేర్లు |
|---|---|
| సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్దగల, **''శివ అపార్ట్‌మెంట్స్''**గా పేరొందిన బిల్డింగ్‌లో, 833 చ.గజాలు మొత్తం విస్తీర్ణంలో, 9.46 చ.గజాలు లేదా 7.91 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా బిల్టప్ ఏరియా 265 చ.అ. విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్‌లో PTIN No. 1100618097, మున్సిపల్ నెం. 6-3-906/A/1/1/D కలిగిన ఫ్లాట్ నెం. 1D . | **శ్రీ చికోటి గోపీ కృష్ణ,** తండ్రి: లేట్ చికోటి వెంకట్ రమణ, నివాసం: ఇం.నెం. 16-11-511/4, బ్రిలియంట్ కాలేజ్ ఎదురుగా, దిల్‌సుఖ్‌నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500 036. |
| సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్దగల సర్వే నెం. 19లో ప్లాట్ నెం. 6లో సబ్ ప్లాట్ నెం. 6F (2)లో 250 చ.గజాలు లేదా 209 చ.మీటర్లు విస్తీర్ణం, PTIN No. 1100628910, 1100628911, 1100628909తో మున్సిపల్ ఇం.నెం. 6-3-903/ A/8, 6-3-903/A/8/A/1, 6-3-903/A/8/A/2 కలిగిన ఆస్తి. | **శ్రీ గారపాటి వెంకట సూర్య రామకృష్ణ,** తండ్రి: GS రామారావు, మరణించారు. ప్రాతినిధ్యం వహించు అతని న్యాయవారసులు: **1. గారపాటి విమల కృష్ణ,** భర్త: లేట్ G.V.S.R. కృష్ణ, **2. సుధా చంద్రు,** తండ్రి: లేట్ G.V.S.R. కృష్ణ, **3. గారపాటి రఘురామ్,** తండ్రి: లేట్ G.V.S.R. కృష్ణ. అందరి నివాసం: 6-3-903/A/8, సూర్య నగర్ కాలనీ, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500 082. |

సం/- **(V. మనోహర్ రావు), అడ్వకేట్**
ప్లాట్ నెం. 399, రోడ్ నెం.81, ఫేజ్-3, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033, **ఫోన్: 9849016333.**